శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.

బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం.

ద్వితీయభాష - తెలుగు - పాఠ్యప్రణాళిక.

సెమిస్టరు - 1 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

1. ప్రాచీన పద్యభాగము :

1. గంగా శంతనుల కథ : నన్నయ -ఆంధ్రమహాభారతము -ఆదిపర్వము -చతుర్థాశ్వాసము. (1 -47పద్యములు ) 'నరవరుడగు ' అను పద్యము నుండి 'దివ్యభూషణాలంకృత' అను పద్యమువరకు.

2.ద్రౌపదిపరిదేవనము : తిక్కన-ఆంధ్రమహాభారతము-ఉద్యోగపర్వము-తృతీయాశ్వాసము.(100-125పద్యములు) 'ధర్మనందనుపలుకులు' అను పద్యము నుండి 'అని యూఱడిలగ పలికిన' అను పద్యమువరకు.

2. ఆధునిక పద్యభాగము :

1. దేశభక్తి - గురజాడ. ( 'కన్యక' కు బదులుగా )
2. దేశచరిత్రలు. - శ్రీశ్రీ

3. కథానికలు :

1. చింతలతోపు. - పాపినేని శివశంకర్.
2. సావుకూడు - బండి నారాయణ స్వామి.

4. వ్యాకరణాంశములు :

1. సంధులు : అ) సంస్కృత సంధులు : సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ, అనునాసిక సంధులు.
ఆ) తెలుగు సంధులు : అత్వ, ఇత్వ, ఉత్వ, త్రిక, గసడదవాదేశ, రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత సంధులు.

2. సమాసములు : అ) తత్పురుష.
ఆ) కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

APPROVED

1. [signature]
2. [signature]
3. NVRao
4. [signature]
5. M.Rajyalakshmi
6. B. Bayu Babu
7. [signature]
8. S. yacn

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.

బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.

సెమిష్టరు - 1 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

## ప్రశ్నాపత్రవిధానము.

సమయం: 3 గంటలు. **సెక్షన్ - ఎ.** అత్యధికమార్కులు: 75 మా.

1. ప్రాచీనపద్యభాగము నుండి యిచ్చిన రెండు పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థతాత్పర్యములు వ్రాయవలెను. 1×10= 10 మా,
2. ప్రాచీనపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1×12= 12 మా.
3. ఆధునికపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1×12= 12 మా
4. కథానికల నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1×12= 12 మా..

**సెక్షన్ - బి.**

5. ప్రాచీనపద్యభాగమునుండి 3, ఆధునికపద్యభాగమునుండి 3,యిచ్చిన ఆరువాక్యములలో మూడింటికి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయవలెను. 3×3= 9 మా.
6. అ) ఇచ్చిన నాలుగు సంస్క త సంధులలో రెండింటిని సోదాహరణముగా వివరించవలెను. 2×3= 6 మా.
   ఆ) ఇచ్చిన నాలుగు తెలుగు సంధులలో రెండింటిని సోదాహరణముగా వివరించవలెను. 2×3= 6 మా.
7. అ) ఇచ్చిన నాలుగు తత్పురుష సమాసములలో రెండింటిని సోదాహరణముగా వివరించవలెను. 2×2= 4 మా.
   ఆ) ఇచ్చిన నాలుగు సమాసములలో రెండింటిని సోదాహరణముగా వివరించవలెను. 2×2= 4 మా.

**ప్రతిపదార్థములకు అడగదగిన పద్యములు :**

1. గంగా శంతనుల కథ :
   1. గంగనిజాంగదీప్తులెసగం . . . . . . . . . . . . . . . . గరంబులీలతోన్. ( 15 వ పద్యము. )
   2. కనివనకన్యయో . . . . . . . . . . . . . . . . . . . . . చూచెప్రీతితోన్. ( 25 వ పద్యము. )
   3. తనకాజ్ఞావశవర్తులై . . . . . . . . . . . . . . . రాజద్రాజధర్మస్థితిన్.( 43 వ పద్యము. )
   4. అతులతపంబున్ . . . . . . . . . . . . . . . . . . . కందరంబునన్. ( 37 వ పద్యము )

2. ద్రౌపదిపరిదేవనము :
   1. ఆఁ అడి( బోకయున్ . . . . . . . . . . . . . . . . . . . .కల్గనేర్చునే! ( 107 వ పద్యము )
   2. వరమున బుట్టితిన్ . . . . . . . . . . . . . . . . . . దానసెంతయున్ ( 108 వ పద్యము )
   3. ద్రోవది బంధురంబయిన . . . . . . . . . . . . . . . లేచి యార్తయై. ( 114 వ పద్యము )
   4. నెట్టన యిట్టియల్క . . . . . . . . . . . . . . . . . .గల్గనచ్యుతా! ( 118 వ పద్యము )

APPROVED

1. [signature]
2. [signature]
3. NVRAO
4. [signature]
5. [signature]
6. [signature]
7. [signature]
8. S. [signature]

# శ్రీ యఌమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.

## బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.

## సెమిష్టరు - 1 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

### మాదిరి ప్రశ్నాపత్రము.

సమయం: 3 గంటలు. **సెక్షన్ - ఎ.** అత్యధికమార్కులు: 75 మా.

1. ఈక్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్ధ తాత్పర్యములు వ్రాయుము. 1x10=10మా.

అ) గంగ నిజాంగదీప్తులెసగం జనుదెంచి లతాంగి సంతతో
త్తుంగ పయోధర ద్వితయ తోయరుహాయత చారునేత్ర ది
వ్యాంగనయై ప్రతీపవసుధాధిపు శాలవిశాల దక్షిణో
త్సంగమునందు మన్మథవశంబుననుండె( గరంబులీలతోన్.

ఆ) వరమున(బుట్టితిన్ భరతవంశంబు (జొచ్చితి నందు (బాండుభూ
వరునకు (గోడలైతి( జనవంద్యుల( బొందితి నీతివిక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపు కాంచితిన్
సరసిజనాభ! యిన్నిట( బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్

2. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. గంగ శంతనుల వృత్తాంతమును వివరింపుము.
   2. ద్రౌపది కృష్ణుల సంభాషణను వివరింపుము.
3. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. ' దేశభక్తి ' కవితలో గురజాడవారి దేశభక్తిని వివరింపుము.
   2. శ్రీశ్రీ వర్ణించిన ' దేశచరిత్రలను ' వివరింపుము.
4. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. ' చింతలతోపు ' కథానిక సారాంశమును వివరింపుము.
   2. ' సావుకూడు' కథానికలో సామాజికాంశములు వివరింపుము.

**సెక్షన్ - బి.**

5. ఈ క్రింది వాక్యములలో మూడింటికి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయుము. 3x3=9మా.
   1. ఇష్టమున పరిగ్రహింపు నన్ను
   2. భూనాథ! వీడు నీ సూనుడనియె.
   3. కులాంగన నిట్లొనర్తురే!
   4. కండకలవాడేను మనిషోయ్.
   5. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు.
   6. ఇదికాదోయ్ చరిత్ర కర్థం
6. అ) ఈ క్రింది సంస్కృత సంధులలో రెండింటిని సోదాహరణముగా వివరింపుము. 2x3=6మా.
   1. సవర్ణదీర్ఘసంధి. 2. గుణసంధి. 3. యణాదేశసంధి. 4. అనునాసికసంధి.

   ఆ) ఈ క్రింది తెలుగు సంధులలో రెండింటిని సోదాహరణముగా వివరింపుము. 2x3=6మా.
   1. ఉత్త్వసంధి 2. గసడదవాదేశసంధి. 3. రుగాగమసంధి. 4. టుగాగమసంధి.
7. అ) ఈ క్రింది తత్పురుష సమాసములలో రెండింటిని సోదాహరణముగా వివరింపుము. 2x2=4మా.
   1. తృతీయతత్పురుష 2. పంచమీతత్పురుష 3. షష్ఠీతత్పురుష 4. సప్తమీతత్పురుష

   ఆ) ఈ క్రింది సమాసములలో రెండింటిని సోదాహరణముగా వివరింపుము. 2x2=4మా.
   1. ద్విగుసమాసము. 2. ద్వంద్వసమాసము. 3. విశేషణపూర్వపదకర్మదారయ 4. బహువ్రీహి.

APPROVED

1.
2.
3. NVRao
4.
5.
6.
7.
8. S.Yacob

# ఆధునిక పద్యభాగము

## 1. దేశభక్తి

- గురజాడ అప్పారావు

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా;
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్ !

పాడి పంటలు పొంగి పొర్లే
దారిలో నువు పాటుపడవోయ్;
తిండి కలిగితె కండకలదోయ్
కండకల వాడేను మనిషోయ్ !

ఈసురోమని మనుషులుంటే,
దేశమే గతి బాగుపడునోయ్ ?
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నించవోయ్ !

అన్ని దేశాల్ క్రమ్మవలె నోయ్
దేశి సరుకుల నమ్మ వలెనోయ్;
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సంపద లబ్బవోయి !

ఈ శీర్షికతోపాటు 'దేశమును ప్రేమించుమన్నా' అన్న శీర్షిక కూడా వుంది.



వెనక చూసిన కార్యమేమోయ్ ?
మంచి గతమున కొంచెమేనోయ్
మందగించక ముందు అడుగేయ్
వెనుకపడితే వెనకే నోయ్ !

పూను స్పర్ధను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహం పెంచబోకోయ్
కత్తి వైరం కాల్చవోయ్ !

దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్;
పూని యేదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయ్ !

ఒర్వలేమి పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్;
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్ !

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయ్ ?
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్ !

స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్ !

చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలె నోయ్,
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలె నోయ్ !

మతం వేరైతేను యేమోయ్ ?
మనసు వొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగీ
లోకమున రాణించు నోయి !

దేశమనియెడి దొడ్డ వృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్,
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్ !

ఆకులందున అణగి మణగీ
కవిత కోకిల పలకవలె నోయి
పలుకులను విని దేశమం దభి
మానములు మొలకెత్తవలె నోయ్ !

('కృష్ణాపత్రిక', 1913 ఆగస్టు 9. రచనా కాలం 1910)

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.

బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం.

ద్వితీయభాష - తెలుగు - పాఠ్యప్రణాళిక.

సెమిష్టరు - 2. ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

1. ప్రాచీన పద్యభాగము :

   1. ఇందీవరాక్షునికథ : పెద్దన - మనుచరిత్రము - పంచమాశ్వాసము. ( 3 - 26 పద్యములు )
      'అప్పుడు గంధర్వపతి ' నుండి 'ఊరుపాడైన ' అను పద్యము వరకు.
      ( ' సాయుజ్యము ' పాఠమునకు బదులుగా. . . )
   2. సుభద్రా పరిణయము : చేమకూర వేంకటపతి-విజయవిలాసము-తృతీయాశ్వాసము (93 -139 పద్యములు.)
      'తనయుని పెండ్లి ' నుండి ' తేరెక్కి దంపతులరుగ ' వరకు.

2. ఆధునిక పద్యభాగము :

   1. పిరదౌసి లేఖ : జాషువా. ( ' ఆ సుల్తాను' అను పద్యము నుండి ' అనుచు విలిఖించె ' పద్యము వరకు.
   2. చెట్టు : గెడ్డాపు సత్యం. ( కవితావైజయంతి కవితా సంకలనం నుండి 1 - 25 పద్యములు.)
      ( ' శ్రీ నిదానం ' నుండి ' మహిమనీది ' అను పద్యము వరకు. )

3. కథానికలు :

   1. నమ్ముకున్ననేల - కేతువిశ్వనాథరెడ్డి.
   2. అమ్మకు ఆదివారంలేదా? - ముప్పాళ్ళ రంగనాయకమ్మ.

4. నవల :

   ' బతుకాట ' : డా. వి.ఆర్. రాసాని.

APPROVED

శ్రీ యల్లమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.
బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.
సెమిష్టరు - 2 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

ప్రశ్నాపత్రవిధానము.

సమయం: 3 గంటలు. | సెక్షన్ - ఎ. | అత్యధికమార్కులు: 75 మా.

1. ప్రాచీనపద్యభాగమునుండి యిచ్చిన రెండు పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థతాత్పర్యములు వ్రాయవలెను. 1x10= 10 మా.
2. ప్రాచీనపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1x12= 12 మా.
3. ఆధునికపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1x12= 12 మా.
4. కథానికలనుండి యిచ్చిన రెండుప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూపసమాధానము వ్రాయవలెను 1x12= 12 మా.

సెక్షన్ బి

5. ప్రాచీనపద్యభాగమునుండి 3, ఆధునికపద్యభాగమునుండి 3,యిచ్చిన ఆరువాక్యములలో మూడింటికి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయవలెను. 3x3= 9 మా.
6. ఉపవాచకము నవలనుండి యిచ్చిన నాలుగుప్రశ్నలలో రెండింటికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 2x10= 20 మా.

ప్రతిపదార్థములకు అడగదగిన పద్యములు :

1. ఇందీవరాక్షునికథ :
   1. కలదుల్లోకయశః . . . . . . . . . . . . . . . . . తజ్జిఘృక్షారతిన్.
   2. కంటే బ్రాహ్మణు(డెన్ని . . . . . . . . . . . . . . . . చర్చారతిన్.
   3. అనినం గన్నులు . . . . . . . . . . . . . . . . . కరాళధ్వనిన్.
   4. నా యజ్ఞానము . . . . . . . . . . . . . ..యేనోపంగదే హింసకున్.
2. సుభద్రా పరిణయము :
   1. తనయుని పెండ్లి . . . . . . . . . . . . . . . . . . . జేరెనయ్యెడన్.
   2. చక్కెరవింటిరాజు. . . . . . . . . . . .. . . . . వజీరుడయ్యెడన్.
   3. అనిమిషభావ . . . . . . . . . . . . . . . . . . . . . . గరంగగన్.
   4. కలరొకొ యెవ్వరైన . . . . . . . . . . . . . . . మురారి చెంగటన్.

'బతుకాట' నవల నుండి అడగదగిన ప్రశ్నలు :

1. 'బతుకాట' నవల నామౌచిత్యము.
2 'బతుకాట' లో స్త్రీ పాత్రలు.
3. 'బతుకాట' నవలలో సాంఘిక, అర్థిక పరిస్థితులు.
4. గురుపుల చరిత్ర.
5. వెంకోజీ పాత్ర చిత్రణ.
6. సిద్ధోజీ పాత్ర చిత్రణ.
7. నవలలో తిరుమల యాత్ర ప్రశస్తి.
8. 'బతుకాట' నవలలో భారతసంబంధ జానపద కథలు.

APPROVED

1 [signature]
2 [signature]
3 NVRAO
4 [signature]
5 [signature]
6 B. Bayya Babu
7 [signature]
8 S. Yacob

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.
బి.ఏ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ మొదటి సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.
సెమిస్టరు - 2. ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

## మాదిరి ప్రశ్నాపత్రము.

సమయం: 3 గంటలు.

## సెక్షన్ - ఎ.

అత్యధికమార్కులు: 75 మా.

1. ఈక్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థతాత్పర్యములు వ్రాయుము. 1x10=10మా.

అ) కంటే బ్రాహ్మణుడెన్ని కాఱులఱచెన్ గర్వించి ? వీరెల్ల నా
కంటెం బాత్రునె విద్య ? కెట్లు నిది నేఁ గైకొందునంచున్ మది
న్గెంటెంపుంజల ముప్పతిల్లఁ గపటాంతేవాసినై శాంబరిన్
గొంటుంజందము మీఱ శిష్యుల గెడం గూర్చుండి, చర్చారతిన్.

ఆ) చక్కెరవింటిరాజు నెకసక్కెము లాడగజాలు నెక్కుడుం
చక్కదనంబు గల్గు నెఱ సాహసపుం గొమరుండు మ్రొక్కగా,
నక్కునజేర్చి మే నిమిరి యౌదల మూర్కొని చొక్కుచుండె లో
నెక్కొను వేడ్క నిక్కు చెవినీలని నెక్కు వజీరుడయ్యెడన్.

2. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. బ్రహ్మమిత్రుడు ఇందీవరాక్షుని శపించిన విధము వివరింపుము.
   2. సుభద్రా పరిణయ వృత్తాంతమును వివరింపుము.
3. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. పిరదౌసి లేఖ సారాంశమును వివరింపుము.
   2. చెట్టు గొప్పదనమును కవి వర్ణించిన విధము వివరింపుము.
4. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1x12=12మా.
   1. ' నమ్ముకున్ననేల' కథానికలో వీరన్న పాత్ర చిత్రణ.
   2. ' అమ్మకు ఆదివారం లేదా'? కథానిక ద్వారా రచయిత్రి సందేశం.

## సెక్షన్ - బి.

5. ఈ క్రింది వాక్యములలో మూడింటికి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయుము. 3x3=9మా.
   1. యే నోపంగదే హింసకున్.
   2. మల్లె వట్టిన చేని క్రమంబు గాఁగ.
   3. అనిమిషభావ మీసమయమందు ఫలించె.
   4. రాజిక్కరణిన్ మృషల్వల్కునే !
   5. మాయాజలతారున రాదుగదా పసిండి.
   6. నీదు త్యాగ మలవడునే !
6. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 2x10=20 మా.
   1. బతుకాట నవల నామౌచిత్యము.
   2. బతుకాట నవలలో స్త్రీ పాత్రలు.
   3. గురువుల చరిత్ర
   4. వెంకోజీరావు పాత్ర చిత్రణ

APPROVED

1 [illegible]

2 [illegible]

3 NVRao

4 [illegible]

5 [illegible]

6 [illegible]

7 [illegible]

8 [illegible]

త్సనిశిత శాపశూల హతి సుక్కితిగా యిఁకఁగొన్ని నాళ్లపైఁ
దనయను మ్రింగఁ బోయి యొక ధన్వుని దివ్యశరార్చిఁ బ్రేలి వే
కనియెదు భద్ర మన్నఁ దురగంబుపయిం బడి పొద్దుగ్రుంకఁగన్ 21

క. సన్నపుఁదలయేరున మయి యన్నుకొనుచు నాము దిన్న యట్టి రాఁగా
ఖిన్నుఁడ నై పురి కేఁగితిఁ దిన్నఁదనం బుడిగి కొన్ని దివియలు వెలుఁగన్ 22

క. అంపఁదగువారిఁ గసరచు నంపి నగరు సొచ్చి వెలఁదు లారతు లీఁగా
నిం పఱఁ గశాభిహతులం జంపించితి వారి నన్నిశామధ్యమునన్. 23

సీ. అభ్రమండలి మోచనందాఁక నూరకపెరిఁగినట్లా మేను నరవరేణ్య!
యవధిభూధరసానువందాఁక నూరక వఱచినట్లా మేను పార్థివేంద్ర!
యబ్ధిభూ భువనంబునందాఁక నూరక యెగసి నట్లా మేను జగదధీశ!
యహిలోకతల మంటునందాఁక నూరక పడిన య ట్లవు మేను ప్రభువతంస!

గీ. యఖిలజగములు మ్రింగునం తాఁకలియును నబ్ధు లేడును జెడఁగోలు నంత తృషయు
నచనలచాలసచణ మైన యదటుఁ గలిగె నసురభావంబు ననుఁ జెందునవసరమున. 24

క. రక్కసుడనై నెపం బిడి యొక్కొక యపరాధమునకు నొక్కొక్కఁడు గా
బొక్కఁగ లోకము పురపురఁ బొక్కఁగఁ బాడయ్యె నంతిపురముం బురమున్. 25

తే. ఊరు పా డైనఁగెళవుల యూళ్ల కుఱికి మెసవ దొరఁకొంటిఁ! బ్రజ మారి మసఁగినట్లు
తీఱెఁ గతిపయదినముల దేశ మెల్ల మల్లె వట్టిన చేని క్రమంబు గాఁగ. 26

# 4. ఇందీవరాక్షుని కథ

పెద్దన

(మనుచరిత్రము పంచమాశ్వాసము 3 వ పద్యము నుండి 26 వ పద్యము వరకు )

గీ. అపుడు గంధర్వపతి మహి కవతరించి , రాజు విస్మయమున హయరాజు డిగ్గ
నక్కు సేర్చి ము దంబుతో ననియె దంతకిరణములు హారకాంతులు సరసమాడ 3

సీ. భద్రమా నీకు నీ బాహాభృతక్షితిఁ బ్రజలకు ? లెస్సలా రాచవారు?
ధన్యుండ నైతి నీ దర్శనంబునఁ జేసి నా దుష్కృతము లెల్ల నాశమొందె,
నీ. నీ జగత్త్రయి నన్ను నిందీవరాక్షాఖ్యఁ గీర్తించు నప్సరో గీతసరణి,
గారాపుమీతల్లి కడవాఁడఁ గాని నే గణుతింపఁ గడవాఁడఁ గాఋమయ్య
గీ. పెండ్లి కొడుకవు మాకు , నీ బిసరుహాక్షి కూర్మినందన, యొక మౌని ఘోర శాప
వికృతి మానిసిదిండి నై యకట ! దీని ప్రాణముల కల్గఁ దలఁచితిఁ బాపబుద్ధి, 4

క. అనునెడ వచ్చి మనోరమ జనకుని పాదముల కెఱఁగ సస్నేహమతిం
గనుఁగవ నీ రొలుకఁగ నం దన మూర్ధ ఘ్రాణ మతఁడు దయఁ గావించెన్. 5

ఆ. అపుడు విస్మితాత్ముఁడై వరూథిని సుతుఁ డేమి కారణమున నేతపస్వి
యిట్టి శాప మిచ్చె నెఱిఁగింపు విన వేడు కయ్యె ననఘ ! యనిన నాతఁడనియె 6

మ. కలఁడుల్లోకయశః పురంద్రి జగతిన్ గంధర్వ వంశంబునన్
నలనాభాహ్వయుఁ, డేఁ దదీయతనయుండన్ బ్రహ్మమిత్రుండు శి
ష్యులకుం గంటను వత్తిఁ బెట్టుకొని యాయుర్వేద మొరంత ప్రొ
ద్దులఁ జెప్పన్ వినుచుండి మానసమునందుం దజ్జిఘృక్షారతిన్. 7

తే. మౌనివరుఁ జేరి భక్తి నమస్కరించి చెప్పవే నాకు నీ విద్య శిష్యకోటి

తోడఁ గూడంగ నేఁ గృతార్థుండ నగుదు ననుచుఁ బ్రార్థింప ననుఁ జూచి యపహసించి. 8

క. నటవిట గాయక గణికా కుటిలవచ శ్శీధురసము గోలెడు చెవికిం

గటు వీశాస్త్రము వల దిచ్చట నినుఁ జదివింపకున్న జరుగదె మాకున్ 9

గీ. అనఁగ నే నట్టివాఁడఁగా ననఘచరిత ! యించుకించుక మీవంటి యెఱుక గలుగు

పెద్దవారల శిక్షలఁ బెరిగిఁ నాఁడ నవధరింపుము శిష్యుఁగా ననిన నతఁడు 10

క. ధన రాజ్యరమా మదమునఁ గనుగానని నిన్ను శిష్యుగా గైకొనుకం

టెను నేరమి గలదె ? నన్నుఁ గనలించుచుఁ బేల కిఁకఁ బోకాలు మటన్నన్ 11

క. అచటన్ 'ద్వేష్టి గతాయు శ్చ చికిత్సక ' మను నయోక్తి చర్చను నుచ్చా

వచ వచనంబులఁ గోపము ప్రచురము గానీక మౌనిపతి కి ట్లంటిన్ 12

తే. నీవు నదివింతు వనుచు నిన్నియును విడిచి బిచ్చ మెత్తంగ రాదుగా బేలతపసి !

కడవ నాడకు చాలు నీ గొడవ యేల ? వెఱ్ఱదన మేల ? యని మది లజ్జవొడమి. 13

శా. కంటే బ్రాహ్మణుఁడెన్ని కాఱు లఱచెన్ గర్వించి ? వీ రెల్ల నా

కంటెం బాత్రులె విద్య ? కెట్లు నిది నేఁ గైకొందునంచున్ మది

న్గెం టెంపుంజల ముప్పతిల్లఁ గపటాంతేవాసి నై శాంబరిన్

గొంటుంజందము మీఱ శిష్యుల గెడం గూర్చుండి. చర్చారతిన్ 14

గీ. కాయ బాల గ్రహోర్ధ్వాంగకములు నాల్గు శల్య దంష్ట్రా జరా వృష సంజ్ఞ నాల్గు

నైన యష్టాంగకము దావు లారఁగల్గు వైద్య మెనిమిది నెలల సర్వమును నేర్చి. 15

క. ఇరుమూఁడు రుచుల దోషపు విరసత మానన్ జ్వరాది వృష్యాంతం బై

పరఁగు చికిత్సయుఁ గని శాం బరిఁ బాసి తపస్వితోడ మదమున నంటిన్ 16

శా. తండ్రీ ! నాకు ననుగ్రహింపఁగదె వైద్యం బంచుఁ బ్రార్థించినన్

గండ్రల్ గా నటు లాడి ధిక్కృతులఁ బోకా ల్మంటి వోహో! మదిం

దీండ్రల్ గల్గినవారి కేకరదినేనిన్ విద్య రా కుండునే ?

గుండ్రా దాఁచినఁ బెండ్లి యెమిటికిఁ జక్కుం గష్టముష్టింపచా! 17

మ. అనినం గన్నులు జేవురింప నధరం బల్లాడ వేల్లత్వనః

పున రుద్య ద్భ్రుకుటీ భుజంగ యుగళీ పూత్కార ఘోరానిలం

బన నూర్పుల్ నిగుడన్ లలాటఫలకం బందంద ఘర్మాంబువుల్

చినుకం గంతుదిద్విక్షు రూక్షనయన క్ష్వేళా కరాళ ధ్వనిన్ 18

ప. జటిలుండు గిటకిటం బండ్లు గొఱికి హుమ్మని కటమ్ము లదర ముకుపుటమ్ములు

నటింపఁ గటకటా ! కుటిలాత్మా ! యటమట మ్మున విద్య గొనుటయుంగాక

గుటగుటలు గురువుతోనా! యని కటకటం బడి కకపాలలోని బూది కేలం గొని

యాసురి యగు మాయ మాయెడం బ్రయోగించి వంచించి యపహసించితివి

గావున , నసుర వై పిశితంబును వసయును నసృగ్రసంబు నశనంబులుగా మెసవి

వసుధ వసియింపు మని బసుమంబు సల్ల, గుండె జల్లుమని కల్లువడి మునితల్లజు

పదపల్లవంబులం దొల్లి యిట్లంటి.

శా. నా యజ్ఞానము సైఁచి సంయమివరేణ్యా ! కావవే రాక్షసుం

డై యే నెట్లు భరించువాఁడ దురితంబయ్యే! నృమాంసంబు కూ

డై యే నెట్లు భుజించువాఁడ నుదరం, బార్ద్రాంతరంగుండ వై

యోయయ్యా! దయసేయవే యవధి, యే నోపంగదే హింసకున్.

చ. అనినఁ బ్రసన్నుఁడై ముని కరాబ్జములన్ నను నెత్తి వత్స! మ

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల - నరసాపురం.
బి.ఎ.,బి.యస్‌సి.,బి.కాం. రెండవ సంవత్సరం.
ద్వితీయభాష - తెలుగు - పాఠ్యప్రణాళిక.
సెమిస్టరు - 3 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

1. ప్రాచీన పద్యభాగము :
   1. వామనావతారము : పోతన - ఆంధ్రమహాభాగవతం - అష్టమస్కంధము - (582-621)
      'కులమున్' అనుపద్యము నుండి 'రవిబింబంబుపమింప' అనుపద్యము వరకు.
   2. శాలివాహనబిజయము : కొఱవిగోపరాజు -సింహాసనద్వాత్రింశిక -ప్రథమాశ్వాసము (115-165)
      'సజ్జితదానధర్మ' అనుపద్యము నుండి 'ఇట్టు విక్రమార్కుడీల్గిన'అనుపద్యము వరకు.
2. ఆధునిక పద్యభాగం :
   1. హరిజనశతకము : కుసుమ ధర్మన్న (1-20)
      'శ్రీహరినుత'అనుపద్యము నుండి 'నీకులంబు వారు' అనుపద్యము వరకు.
   2. ఆర్తగీతం : దేవరకొండ బాలగంగాధరతిలక్
      ( 'అమృతం కురిసినరాత్రి' కవితాసంపుటి నుండి. )
      ('సంక్రాంతి సంబరము' పాఠ్యభాగమునకు బదులుగా.)
3. గద్యభాగము : వ్యాససంపుటి.
   1. తెలుగుభాష. : ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి.
   2. వ్యక్తిత్వవికాసం. : ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి.
4, వ్యాకరణము :
   అ) ఛందస్సు : 1. వృత్తములు : ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము.
      2. ఉపజాతులు : తేటగీతి, ఆటవెలది, సీసము. ( కందపద్యమునకు బదులుగా )
   ఆ) అలంకారములు : 1. అర్థాలంకారములు : ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, శ్లేష, అర్థాంతరన్యాస, అతిశయోక్తి.
      2. శబ్దాలంకారము : వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, యమకము.

APPROVED

1 [signature]
2 [signature]
3 NVRAO
4 [signature]
5 M. Rajyalakshmi
6 B. Bajan Babu
7 [signature]
8 S. Yacob

శ్రీ యల్లమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.
బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ ద్వితీయ సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.
సెమిస్టరు - 3 ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

ప్రశ్నాపత్రవిధానము.

సమయం: 3 గంటలు.

సెక్షన్ - ఎ.

అత్యధికమార్కులు: 75 మా.

1. ప్రాచీనపద్యభాగము నుండి యిచ్చిన రెండు పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థతాత్పర్యములు వ్రాయవలెను. 1x10= 10 మా.
2. ప్రాచీనపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1x12= 12 మా.
3. ఆధునికపద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1x12= 12 మా.
4. గద్యభాగము నుండి యిచ్చిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయవలెను. 1x12= 12 మా.

.సెక్షన్ - బి

5. ప్రాచీనపద్యభాగమునుండి 3, ఆధునికపద్యభాగమునుండి 3,యిచ్చిన ఆరువాక్యములలో మూడింటి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయవలెను. 3x3= 9 మా.
6. అ) ఇచ్చిన రెండు వృత్తపద్యములలో ఒకదానిని సోదాహరణముగా వివరించవలెను. 1x5= 5 మా.
   ఆ) ఇచ్చిన రెండు ఉపజాతిపద్యములలో ఒకదానిని సోదాహరణముగా వివరించవలెను. 1x5= 5 మా.
7. అ) ఇచ్చిన రెండు శబ్దాలంకారములలో ఒకదానిని సోదాహరణముగా వివరించవలెను. 1x5= 5 మా.
   ఆ) ఇచ్చిన రెండు అర్థాలంకారములలో ఒకదానిని సోదాహరణముగా వివరించవలెను. 1x5= 5 మా.

ప్రతిపదార్థములకు అడగదగిన పద్యములు :

1. వామనావతారము :
   1. కులమున్ . . . . . . . . . . . . . . . . . . వదాన్యోత్తమా! ( 1వ పద్యము )
   2. కారేరాజులు . . . . . . . . . . .యిక్కాలమున్ భార్గవా! ( 5వ పద్యము )
   3. ఇంతింతై వటుడిం . . . . బ్రహ్మాండాంత సంవర్తియై. (35వ పద్యము)
   4. రవిబింబంబు . . . . . . . . బ్రహ్మాండమున్నిండుచోన్. (36వ పద్యము)
2. శాలివాహనవిజయము :
   1. సజ్జితదానధర్మ . . . . . . . . . . . . సేయుచుండగన్. ( 1వ పద్యము)
   2. అర్కునిమూర్తి . . . . . . . . . . . . . బంపునావుడున్. ( 8వ పద్యము)
   3. సత్పాత్ర ప్రతిపాదితార్థు(డయి . . . . . . లక్ష్యంబులై. (24వ పద్యము)
   4. వరపుత్రుం . . . . . . . . . . . . . . . . . జేటువాటిల్లదే. (31వ పద్యము)

APPROVED

1
2
3 NVRao
4
5
6 B. Bhaskar Babu
7
8 S. yada

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.
బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ రెండవ సంవత్సరం. ద్వితీయభాష - తెలుగు.
సెమిష్టరు - 3. ( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)
మాదిరి ప్రశ్నాపత్రము.

సమయం: 3 గంటలు.

సెక్షన్ - ఎ.

అత్యధికమార్కులు: 75 మా.

1. ఈక్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థతాత్పర్యములు వ్రాయుము. 1×10=10మా.

అ) కారేరాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వారేరీ? సిరిమూటగట్టుకొని పోవంజాలిరే భూమిపై
బేరైనం గలదే, శిబి ప్రముఖులం బ్రీతిం యశః కాములై
యీరే కోర్కెలు వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా!

ఆ) అర్కునిమూర్తి సర్వకళలందు( బ్రవీణుడు సంగరస్థలిం
గర్కశరాజలోకలయకాలు(డు దానవినోది పాపసం
పర్కవిదూరుడు( డార్తపరిపాలనశీలనశాలి విక్రమో
దర్కు(డు విక్రమార్కు(డిట కాతని( బిల్వగ( బంపు నావుడున్.

2. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1×12=12మా.
   1. వామనావతార వృత్తాంతమును వివరింపుము.
   2. శాలివాహనుడు విక్రమార్కునిపై విజయము సాధించిన విధము వివరింపుము.

3. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1×12=12మా.
   1. హరిజనశతకము నందు కవి వర్ణించిన కృతయుగ, కలియుగ ధర్మములు.
   2. 'ఆర్తగీతం' కవితలో తిలక్ మానవతావాదమును వివరింపుము.

4. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1×12=12మా.
   1. 'తెలుగుభాష' ప్రాచీనతను, విశిష్టతను వివరింపుము.
   2. వ్యక్తిత్వవికాసమునకు దోహదపడు అంశములను వివరింపుము.

సెక్షన్ బి.

5. ఈ క్రింది వాక్యములలో మూడింటికి సందర్భసహితవ్యాఖ్యలు వ్రాయుము. 3×3=9మా.

1. వటుడు దా బ్రహ్మాండమున్నిండుచోన్. 2. మహి వదాన్యుడు మఱియొకడు(గలడె.
2. సాహసంబు సేయు సాహసాంక. 4. మాయబుద్ధి చూడ మచ్చుకైననులేదు.
5. వ్యాధిబాధ లేక వర్ధిల్లినారయా. 6. ఈ నాగరికతారణ్యవాసం భరించలేను.

6. అ) ఈ క్రింది వృత్త పద్యములలో ఒకదానిని గూర్చి సోదాహరణముగా వివరింపుము. 1×5=5మా.
   1. చంపకమాల 2.మత్తేభము

   ఆ) ఈ క్రింది ఉపజాతి పద్యములలో ఒకదానిని గూర్చి సోదాహరణముగా వివరింపుము. 1×5=5మా.
   1. తేటగీతి 2. సీసము

7. అ) ఈ క్రింది అర్థాలంకారములలో ఒకదానిని గూర్చి సోదాహరణముగా వివరింపుము. 1×5=5మా.
   1. రూపకము 2.అతిశయోక్తి

   ఆ) ఈ క్రింది శబ్దాలంకారములలో ఒకదానిని గూర్చి సోదాహరణముగా వివరింపుము. 1×5=5మా.
   1. లాటానుప్రాస 2. యమకము

APPROVED

1 [signature]
2 [signature]
3 NVRao
4 [signature]
5 [signature]
6 [signature]
7 [signature]
8 S. [signature]

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల - నరసాపురం.
బి.ఎ.,బి.యస్‌సి.,బి.కాం. రెండవ సంవత్సరం.
సెమిస్టరు - 4 'నాయకత్వ విద్య' **Leadership Education**
( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

**పాఠ్యాంశములు. Syllabus.**

1. యూనిట్ - 1. Unit - 1.

నాయకత్వం - నిర్వచనము - లక్షణాలు - ప్రాధాన్యత -వివిధ సిద్ధాంతాలు -నిర్వహణ యొక్క యితరవిధులు, నాయకత్వ నైపుణ్యములు.

Leadership – definition – traits – significance – different theories – other functions of management – successful leadership.

2. యూనిట్ - 2. Unit - 2.

వ్యక్తిగత ప్రవర్తన - ప్రేరణ స్వభావము - ప్రాముఖ్యత - లక్షణాలు - మాస్లో క్రమానుగత సిద్ధాంతము - నాయకత్వమునకు నిర్వహణకు గల భేదాలు.

Individual behavior – nature of motivation - significance - concepts – Maslow `s motivation theory – difference between leadership and management.

3. యూనిట్ - 3. Unit - 3.

సమాచారము - నిర్వచనము - లక్షణములు - వివిధరకముల ఛానెల్‌ల సమాచారములు - సమర్థవంతమైన కమ్యూనికెషన్ ప్రక్రియ, అందలి సోపానములు.

Communication – definition – characteristics – communication of different channels – successful communication process and its different steps.

4. యూనిట్ - 4. Unit - 4.

సమూహము - చైతన్యము - అభివృద్ధి - లక్షణములు - అందలి వివిధరకములు - సమూహము నందు ప్రజలు నిర్వ హించు పాత్ర.

Group – dynamics –development – characteristics – different types - role of people in group,

5. యూనిట్ - 5. Unit - 5.

బృందము - లక్షణములు - దాని విస్తారము - దాని నిర్మాణము - అందలి రకములు - బృందనిర్మాణము వలన కలుగు ప్రయోజనములు.

Team – characteristics - its development and building – different types – advantages of team building.

APPROVED

1 [signature]
2 [signature]
3 NVRao
4 [signature]
5 [signature]
6 B [signature]
7 [signature]
8 S. yacob

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.
బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ ద్వితీయ సంవత్సరం.
సెమిష్టరు - 4. '<u>నాయకత్వ విద్య</u>'
( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

ప్రశ్నానిధి ( Question Bank )

సమయం: 2 గంటలు. అత్యధికమార్కులు: 50 మా.

Time 2 hrs. Max. Marks. 50.

1. ప్రతి యూనిట్ నుండి కనీసము రెండు ప్రశ్నలతో సెక్షన్ - ఎ నందు 5 ప్రశ్నలు, సెక్షన్ - బి నందు 5 ప్రశ్నలు ఇవ్వవలెను.
2. ప్రతి సెక్షన్ నుండి రెండు ప్రశ్నలు విధిగా వ్రాయుచు, మొత్తము 10 ప్రశ్నలలో 5 ప్రశ్నలకు సమాధానము వ్రాయవలెను. 5×10= 50మా.

**<u>అడగదగిన ప్రశ్నలు :</u>**

List of Questions:

యూనిట్ - 1.

Unit – 1.

1. నాయకత్వమును నిర్వచించి, ప్రతిభావంతమైన నాయకత్వమును గూర్చి వివరించుము.

   Define leadership and explain successful leadership
2. నాయకత్వములోని వివిధశైలులను లేదా రకములను గూర్చి తెలుపుము.

   Enumerate different types of leadership
3. నాయకత్వనైపుణ్యములను గూర్చి వివరించుము.

   Explain the traits of the Leadership.

యూనిట్ - 2.

Unit - 2.

4. ప్రేరణ అనగానేమి? దానిస్వభావమును గుణగణములను తెలుపుము.

   What is meant by motivation? Explain its nature.
5. మాస్లోక్రమానుగత సిద్ధాంతమును గూర్చి వివరించుము.

   Explain Maslow`s theory of motivation
6. నాయకత్వమును నిర్వచించి, నాయకత్వమునకు నిర్వహణకు గల భేదములను గూర్చి వ్రాయుము.

   Define leadership and differentiate between leadership and management.

యూనిట్ - 3.

Unit - 3.

7. సమాచారమును నిర్వచించుము, సమాచారము యొక్క లక్షణములనుగూర్చి తెలుపుము.
Define communication. What are the different aspects of communication.

8. వివిధరకముల ఛానెల్‌ల సమాచారములపై సమగ్ర వ్యాసము వ్రాయుము.
Write an essay on different channels of communication

9. సమర్థవంతమైన కమ్యూనికెషన్‌ను నిర్వచించి, కమ్యూనికెషన్ ప్రక్రియలోని సోపానములను గూర్చివ్రాయుము.
Define successful communication and explain various steps in communication process.

యూనిట్ - 4.

Unit

10. సమూహము అనగానేమి? సమూహచైతన్యము మరియు అభివృద్ధి ప్రక్రియలను గూర్చివ్రాయుము.
Define a group and explain its activity and development process .

11. సమూహలక్షణములను వివరించి, అందలి రకములను గూర్చివ్రాయుము
What are the characterstics of a group and explain different types of groups.

12. సమూహము నందు ప్రజలు నిర్వహించు పాత్రను గూర్చి వివరించుము.
Explain the role of people in group.

యూనిట్ - 5.

13. బృందము అనగానేమి? దాని లక్షణములను, దానివిస్తారమును వివరించుము.
Define team and what are the features of a team?

14. బృందనిర్మాణము లోని రకములను గూర్చి వివరించుము.
Write an essay on different types of teams.

15. బృందనిర్మాణము అనగానేమి? దానివలనకలుగు ప్రయోజనములను గూర్చి వివరించుము.
What is team building and explain its advantages .

APPROVED

1 [signature]
2 [signature]
3 [signature]
4 [signature]
5 [signature]
6 [signature]
7 [signature]
8 [signature]

శ్రీ యఱ్ఱమిల్లి నారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల -నరసాపురం.

బి.ఎ., బి.యస్.సి., బి.కాం. డిగ్రీ రెండవ సంవత్సరం.

సెమిష్టరు - 4. '<u>నాయకత్వ విద్య</u>'

( 2016-2017 నుండి అమలులోనికి వస్తుంది.)

**<u>మాదిరి ప్రశ్నాపత్రము.</u>**

సమయం: 2 గంటలు. అత్యధికమార్కులు: 50 మా.

ఈక్రింది రెండుసెక్షన్‌లలో ప్రతి సెక్షన్ నుండి రెండు ప్రశ్నలు విధిగా వ్రాయుచు, మొత్తము 10 ప్రశ్నలలో 5 ప్రశ్నలకు సమాధానము వ్రాయవలెను.

Answer any five questions from both sections and attempting any two questions from each section is compulsory 5×10= 50మా.

## Section - A

1. నాయకత్వనైపుణ్యములను గూర్చి వివరించుము..
   Explain the traits of the Leadership .
2. మాస్లోక్రమానుగత సిద్ధాంతమును గూర్చి వివరించుము.
   Explain Maslow`s theory of motivation .
3. వివిధరకముల ఛానెల్‌ల సమాచారములపై సమగ్ర వ్యాసము వ్రాయుము.
   Write an essay on different channels of communication.
4. సమూహలక్షణములను వివరించి, అందలి రకములను గూర్చివ్రాయుము.
   What are the characterstics of a group and explain different kinds of groups..
5. బృందనిర్మాణము లోని రకములను గూర్చి వివరించుము.
   Write an essay on different types of teams.

## Section - B

6. నాయకత్వములోని వివిధరకములను గూర్చి తెలుపుము.
   Enumerate different types of leadership
7. ప్రేరణ అనగానేమి? దానిప్రభావమును గుణగణములను తెలుపుము.
   What is meant by motivation? Explain its nature.
8. సమాచారమును నిర్వచించుము, సమాచారము యొక్క లక్షణములనుగూర్చి తెలుపుము.
   Define communication. What are the different aspects of communication.
9. సమూహము నందు ప్రజలు నిర్వహించు పాత్రను గూర్చి వివరించుము.
   Explain the role of people in group.
10. బృందము అనగానేమి? దాని లక్షణములను, దానివిస్తారమును వివరించుము.
    Define team and what are the features of a team?

APPROVED

1 [illegible] 5 [illegible]

2 [illegible] 6 [illegible]

3 N.V.Rao 7 [illegible]

4 [illegible] 8 S. yacob